# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 74
పేజీలు : 09 | వెల: రూ.5/-
గురువారం
డిసెంబర్ 05, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




మనసంతా సేవే..
C/o.
## గందె వెంకటేశ్వర్లు

- శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో తన మార్క్
- వ్యాపారంలో అందవేసిన చేయి
- సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక ముద్ర

8లో..



8లో..

## కన్నుల పండువగా.. అయ్యప్ప శోభాయాత్ర

- వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న స్వాములు
- మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు



2లో..

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య | పీహెచ్ సీలో తనిఖీలు



8లో..

## ఎంజీఎంలో మహిళా శక్తి క్యాంటీన్

- ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ
- తూర్పులో రూ.1.35 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు




వివరాలు2లో..

# నేను రాను బిడ్డో..



- వెలవెలబోతున్న వెల్ నెస్ సెంటర్
- డాక్టర్లు లేరు.. మందులు లేవు
- ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు తప్పని తిప్పలు
- ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న రోగులు
- కలెక్టర్ దృష్టి సారించాలంటున్న వృద్ధులు

నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుగా మారింది హనుమకొండలోని వెల్ నెస్ సెంటర్ పరిస్థితి. ఉద్యోగులు, పింఛనుదారులతోపాటు జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు ఉచితంగా అందజేయాలన్న లక్ష్యంతో హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ వెళవెలబోతోంది. అనుభవజ్ఞులైన డాక్టర్లు, సరైన సదుపాయాలు కరువయ్యాయి. మందుల లేమి కారణంగా ఇక్కడికి వచ్చేందుకే ఆసక్తి చూపడం లేదు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పలువురు డాక్టర్లు ఒక్కరొక్కరుగా వెళ్లిపోవడంతో ఇక్కడ వైద్యం అందని ద్రాక్షలా మారింది. బీపీ, షుగర్ వంటి సాధారణ పరీక్షలు నిర్వహించేందుకు రోజుల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధాప్యంలో నిత్యం ఉపయోగించే మందులు కూడా అందుబాటులో లేకపోవడంతో వృద్ధులు పడరాని పాట్లు పడుతున్నారు. పెద్దమొత్తంలో డబ్బులు వెచ్చించి కొనుగోలు చేయలేని వారు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ అదే ప్రాంగణంలో ఉన్న వెల్ నెస్ సెంటర్ వైపు కన్నెత్తి చూడకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా వయోవృద్ధులు వచ్చే వెల్ నెస్ సెంటర్ పై కలెక్టర్ దృష్టి సారించాలని వేడుకుంటున్నారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ

# నేను రాను బిడ్డో..

- వెలవెలబోతున్న వెల్ నెస్ సెంటర్
- డాక్టర్లు లేరు..మందులు లేవు
- ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు తప్పని తిప్పలు
- ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న రోగులు
- కలెక్టర్ దృష్టి సారించాలంటున్న వృద్ధులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబాలతోపాటు ఈహెచ్ఎస్ సదుపాయం కల్పించిన అన్ని వర్గాలకూ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ వెలవెలబోతోంది. కనీస వైద్య పరీక్షలకే దిక్కు లేని పరిస్థితి నెలకొంది. అతి సాధారణమైన రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధుల పరీక్షలకే రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఆస్పత్రిలో ఏ డాక్టర్ ఎప్పుడు వస్తాడో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అసలు డాక్టర్ వస్తాడో రాడో కూడా ఎవరికి తెలియడం లేదు. దీంతో వైద్యం కోసం వచ్చే వృద్ధులు, ఇతర ప్రభుత్వోగులు రోజులు తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఒకవైపు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంటే ఇక్కడ మాత్రం వైద్యం అందని ద్రాక్షలాగా మారుతోంది.

## డాక్టర్ల కొరత..

వెల్ నెస్ సెంటర్ లో ఒక్కో వ్యాధి పరీక్షలు నిర్వహించేందుకు ఒక్కో గదిని కేటాయించారు. వివిధ పరీక్షల కోసం వచ్చే వారికి వారికి కేటాయించిన గదిలో డాక్టర్లు పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులను అందజేస్తారు. అయితే డాక్టర్ల కొరత కారణంగా వెల్ నెస్ సెంటర్ లోని పలు గదులకు మూసిఉన్న తలుపులు, వేసిన తాళాలు దర్శనమిస్తున్నాయి. అయితే గత కొంత కాలంగా ఇందులో పనిచేస్తున్న డాక్టర్లు ఒక్కొక్కరుగా వెల్లిపోవడంతో కనీస వైద్యసదుపాయాలు కరువయ్యాయి. దీనికి తోడు అనుభవజ్ఞులైన డాక్టర్లు లేకపోవడంతో సూపర్ స్పెషాలిటి వైద్యం కేవలం కాగితాలకే పరిమితమైంది. అత్యవసర వైద్య సేవలు పొందడానికి ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇక్కట్లు తప్పడం లేదు.







## కలెక్టర్ దృష్టి సారించాలి..

హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ పై హనుమకొండ జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులు, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ కార్డు దారులు కోరుతున్నారు. ఇప్పటికే కనీస వైద్య సౌకర్యాలు అందక అనేక ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు నిత్యం ఉపయోగించే బీపీ, షుగర్ మందులు కూడా అభించడంలేదంటున్నారు. కావాల్సిన మందులు అందుబాటులో లేకపోవడంతో కొత్ రోగాలబారిన పడాల్సి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరువ చూపి అనుభవజ్ఞులైన డాక్టర్లను నియమించడంతోపాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని వేడుకుంటున్నారు.



# త్వరలో సీఎం రేవంత్ రెడ్డి రాక

- వారి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నియోజకవర్గం అభివృద్దే నా ఎజెండా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే తన ఎజెండా అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిన ఇక్కడికి రప్పించి ఆయన చేతుల మీదుగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయించనున్నట్లు ప్రకటించారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8న స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్లు కడియం శ్రీహరి వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సాధించిన విజయాలను గ్రామ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాల పసలేని విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ఠం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి 10 నుంచి 25 మంది ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్‌లో ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు మండల వైస్ ప్రసిడెంట్లు, మండల ప్రధాన కార్యదర్శులు మరియు కార్యదర్శులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన యువ నాయకత్వం కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి మరింత కృషి చేయాలన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..

నిరుపేదలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కడియం శ్రీహరి అన్నారు. గురువారం హనుమకొండ, కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు మండలాలు, రాంపూర్, ఉనికిచర్ల గ్రామాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.17, 65,500 విలువ కలిగిన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో ఔట్ పేషంట్ లు ఎక్కడా అంటూ ఆరా తీశారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు.. ఆసుపత్రికి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి.. ఎలా పనిచేస్తున్నాయి.. వాటి పరిస్థితి ఏంటి.. ఆసుపత్రిలో తాగునీటి పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఆస్పత్రికి సంబంధించిన విషయాలపై ఆరా తీశారు.ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఆసుపత్రిలో ఎక్కువగా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాల భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ప్రజా విజయోత్సవాల నియోజకవర్గ పరిశీలకులు ఆరెపల్లి మోహన్, రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో బాలికలకు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని, హామీ మేరకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జిల్లాలోని పల్లె వెలుగులు, ఎక్స్ప్రెస్, నగర ఆర్డినరీ సర్వీసు, మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీస్ లను మహిళలకు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆయన తెలిపారు. ప్రతిరోజు వరంగల్ జిల్లాలో కార్పొరేషన్ ద్వారా 924 బస్సులకు గాను 774 బస్సులు మహాలక్ష్మి పథకం కింద నడపబడుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. డిసెంబర్ 4 2023 నుంచి 2024 వరకు విజయవంతంగా తొలి ఏడాది పూర్తి చేసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్ రీజియన్ పరిధిలో ఉన్న తొమ్మిది డిపోలలో ఇప్పటివరకు 9 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆదైన రవాణా చార్జీలు మొత్తం 403 కోట్ల 70 లక్షల నిధులను ప్రభుత్వం భరించిందని ఎమ్మెల్యే అన్నారు. హనుమకొండ అభివృద్ధికి ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 100 కోట్ల నిధులతో బస్టాండ్ అభివృద్ధికి, కాజీపేట రైల్వే అధికారులతో మాట్లాడి కాజీపేటలో నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, టీజీఎస్ఆర్ టీసీఆర్ఎం విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భాను కిరణ్, మాధవ రావు, డిపో మేనేజర్లు మోహన్ రావు, భూక్యా ధరంసింగ్, అకౌంట్ ఆఫీసర్ రవీందర్, ఆర్టీసీ కార్మికులు అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా..

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 62వ డివిజన్ కాజీపేట, రహమాత్ నగర్ లో రూ. 40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే నాయిని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సయ్యద్ విజయ రాజాలి, మాజీ కార్పొరేటర్ కుమారస్వామి, సుంచు అశోక్, అధికార ప్రదినిది ఎండీ అంకుస్, నాయకులు ఎంవీ రాజు, సీరిల్ లారెన్స్, కుమ్మరి నీలమ్మ, ఎండీ రఫీ, మాచర్ల జయాకర్, రంగు సుధీర్, శివరాం, శివరామ్, బైరబోయిన రమేష్, అశోక్, కూకట్ల రమేష్, ఓజ్జా కరుణాకర్, పాక భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, రజియా, సులోచన, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 8వ శాఖ ప్రారంభం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ 8వ శాఖ గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామికగా నిలుస్తున్నదన్నారు. 1994లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు రూ.400 కోట్లు టర్నోవర్ పూర్తి చేసుకొని త్వరలో జనగామ, వడ్డేపల్లి నూతన శాఖలు ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ వెంకటేశ్వర్లు, బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్, ముందడ వేణుగోపాల్, పాపిరెడ్డి, కూరపాటి చంద్రమౌళి, మందా స్వప్న శ్రీనివాస్, హరినాథ్, బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, బ్యాంకు సిబ్బంది, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం

**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని దామెర, పులుకుర్తి, ఊరుగొండ క్లస్టర్లలో ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. భూమిపై జీవనోపాధి కోసం ఆరోగ్యకరమైన నేల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాథమిక లక్ష్యం నేల క్షీణత గురించి అవగాహన పెంచడం, ఇది కోత, సేంద్రియ పదార్థాల నష్టం, నేల సంతానోత్పత్తి క్షీణతతో సహా తీవ్రమైన పర్యావరణ సమస్యలను కలిగిస్తుంది. పారిశ్రామికీకరణ, వ్యవసాయ భూమి సరైన నిర్వహణ కారణంగా నేల పరిస్థితి మరింత దిగజారుతుంది. ప్రపంచ నేల దినోత్సవం మట్టి వనరులను నిర్వహించడానికి స్థిరమైన మార్గాల గురించి ఆలోచించమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. ప్రతి 5 సెకన్లలో ఒక సాకర్ మైదానం చుట్టూ ఉన్న మట్టి కోతకు గురవుతుందని మీకు తెలుసా. ఇది భయంకరమైన స్థితి మరియు మట్టి ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 న ప్రపంచ నేల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ నేల దినోత్సవం జనాభా విస్తరణ కారణంగా పెరుగుతున్న సమస్యను కూడా హైలైట్ చేస్తుంది. అందువల్ల, నేల కోతను తగ్గించడానికి, సంతానోత్పత్తిని నిర్వహించడానికి, ఆహార భద్రతను నిర్ధారించడానికి ఒక చర్య తీసుకోవడం అవసరం. ప్రపంచ నేల దినోత్సవాన్ని ఏటా డిసెంబర్ 5న జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఇది 'నేల, నీరు:




జీవితానికి మూలం' అనే దాని చుట్టూ నిర్వహించబడుతుంది. అలాగే, ఐఎస్ఆర్ఐసీ (ఇంటర్నేషనల్ సాయిల్ రిఫరెన్స్ & ఇన్ఫర్మేషన్ సెంటర్) వరల్డ్ సాయిల్ మ్యూజియం ఒక గంట ఆన్లైన్ ఇంటరాక్టివ్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. "నేల కోతను అరికట్టండి, మన భవిష్యత్తును కాపాడండి". నేల నిర్వహణలో పెరుగుతున్న సవాళ్లపై దృష్టి సారిస్తుంది. నేల ఆరోగ్యం, దాని పరిరక్షణను మెరుగుపరచడానికి కృషి చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు, ప్రభుత్వాలు, సంఘాలు, వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన నేల ప్రొఫైల్‌ను పెంచుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాకేష్, రిటైర్డ్ ఏడీఏ ఎన్ఎఫ్ఎస్ఎం కోఆర్డినేటర్ సారంగం, ఏఈఓలు జగదీశ్, రామకృష్ణ, అరుణ్, గవర్నమెంట్ స్కూల్ పిల్లలు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్య షష్టికి రావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డిని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ఆయన నివాసంలో కలిసి ఈనెల 6 నుంచి 12 వరకు జరిగే మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వారికి అందజేశారు.

# ఎంతకాలం ఈ వివక్ష.. ఇకనైన దక్కదా దక్షత

## సమీకృత గురుకులం ఏర్పాటు చేయాలని నిరసన



**వరంగల్,వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గానికి మంజూరైన సమీకృత గురుకులాన్ని డోర్నకల్ మండలంలో నిర్మించాలని డిమాండ్ ఊపందుకుంటుంది. డోర్నకల్ మండలం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్ల కార్డులు చేతపట్టుకోని గాంధీ సెంటర్ లో నిరసన చేపట్టారు. "ఎంతకాలం ఈ వివక్షత.. ఇకనైన దక్కదా దక్షత''అంటూ నినాదించారు. ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, సీఎం స్పందించి డోర్నకల్ మండలంలో ఈ ఇంటిగ్రేటేడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పుల్లా రావు, శేఖర్, సాయి, చిన్ని తదితరుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ కట్టాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట కవిత అన్నారు. భారత జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశం బంజారాహిల్స్ లో గురువారం ఎమ్మెల్సీ కవిత నివాసంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భారత జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క జాగృతి కార్యక్రమాల గురించి కార్యకర్తలతో చర్చించారు. తదనంతరం ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు వచ్చే విధంగా పోరాటం చేసి ప్రజల మన్ననలు పొంది జాగృతిని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, రాకేష్, పల్లెర్ల అనిల్, పోతరాజు మనోజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయాలి

## ● ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టర్ వరకు ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7న రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముందు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీ పేరుతో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసి తీరుతామన్నారు. కేసిఆర్ ప్రభుత్వం లాగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయమని ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న నేడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటి సాకులతో దాట వేస్తున్నదని, కారణం మాత్రం బీఆర్ఎస్ పై నెట్టుతున్నదని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్య ప్రభుత్వం అనుసరించే విధానం కాదని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనా విధానం ప్రత్యామ్నాయం గురించి లోతైన చర్చలు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా ఏడాది ఉత్సవాలను నిర్వహించటం ఏమిటిని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక పునరుద్ధరణ, బూటకపు ఎన్కౌంటర్ లు తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, నీల రవీందర్, మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఒక్కల కిషన్, దామర కొండ రమేష్, చీపురు ఓదయ్య, మంద భద్రయ్య, మొగిలి శ్రీనివాసరావు, పార్టీ సభ్యులు కూనూరు వెంకటేశ్వర్లు, జూలూరు ఇందు, అనిత, గోపాల్, సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు

# యాదయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నడపబడ్డ మాజీ సైనికుల కుటుంబ సురక్ష పథకం ద్వారా గాజుల యాదయ్య సతీమణి గంగాదేవి కుటుంబ సభ్యులకు రూ.16,530ల చెక్కును మాజీ సైనిక సంఘం తెలంగాణ ఎక్ససైజ్ మెన్ చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ మాజీ సైనికుల అధ్యక్షుడు కడప అయోధ్య సాయిని రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సారంగపాణి, లింగారెడ్డి, సామల ప్రభాకర్ రెడ్డి, చీరాల రమేష్, రమణారెడ్డి, కామేశ్వర్, భిక్షపతి, పిట్ట సతీష్, మన్మధరావు, కాంతాల ఆగిరెడ్డి, సాయిని రమేష్, లింగారెడ్డి, జే.రవీందర్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇందిర



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర అన్న భాస్కర్ కుమార్తె వివాహానికి హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ కి హాజరై నూతన వధూవరులైన శివకుమార్ సౌమ్యప్రియ లను ఆశీర్వదించారు. వారితో పాటు జనగాం జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి వడ్లూరి మౌనిక, స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్ , స్టేషన్ ఘనపూర్ మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్, చాగల్ మాజీ ఎంపీటీసీ గణేష్, ఇందిరా మరిది ఐన సింగపురం కిరణ్ కుమార్, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇసంపెల్లి క్రాంతి కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ పోతన నగర్ కు చెందిన క్రాంతి కుమార్ ఎన్నికైనట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు సెప్టెంబర్ లో మొదలై నెల రోజుల పాటు అంతర్జాలంలో ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ నెల 3న ప్రకటించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా క్రాంతి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఇసంపెల్లి క్రాంతి కుమార్ కు పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగరాజు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శాయంపేట గ్రామానికి చెందిన సాధు నాగరాజు ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన పార్టీ అంతర్గత ఎన్నికల్లో ఆయన అత్యధికంగా ఓట్లు సాధించి గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగుల సేవ విశ్వమానవసేవ

## వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతంబ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవ వేడుకలు వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా జడ్జి వీబీ నిర్మల గీతంబ్, విశిష్ట అతిథులుగా డీఎల్ఎస్ఏ సెక్రటరీ వరంగల్ జడ్జి సాయి కుమార్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వరంగల్ జిల్లా జడ్జి, మిగతా అతిథులు మాట్లాడుతూ అంధుల సేవ విశ్వమానవ సేవ అని, వారు మనో నేత్రాలతో చూడగలరన్నారు. వీరికి చట్ట పరిధిలో ఏ సహాయ సహకారాలు కావాలన్న చేస్తామని తెలిపారు. అందివచ్చిన అవకాశాలు వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలని తెలిపారు. డీఎల్ఎస్ఏ ద్వారా బ్రెయిలీ పేపర్లు, స్నాక్స్ అందించారు. జడ్జి స్పందించి తనవంతుగా రూ. 9000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకులు కల్యాణి, మణి శంకర్, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు.

# డీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ అధినాయకుడు విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలకు "విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు" సాధనకై సాగుతున్న రిలే దీక్షలో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రం పోచమ్మ మైదాన్ సర్కిల్ 2వ రోజు రిలే దీక్ష కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి బీసీ ప్రజా సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, మైదం సంజీవ, ఎండీ సలీం, గద్దెల కుమారస్వామి, పెరుమల్ల లక్మం, పెండ్యాల కొమురయ్య, పూజారి హరి ప్రసాద్ గౌడ్ పాల్గొని రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. నేడు కొనసాగుతున్న 2వ రోజు రిలే దీక్షలో డీఎస్పీ వరంగల్ జిల్లా కమిటీ ముఖ్య నాయకులు కేడల ప్రసాద్, సిలువేరు రవి, రొడ్డ మురళి కృష్ణ, గాదె పూర్ణ చందర్, సంగాల శివకృష్ణ, అలువాల శ్రీనివాస్, ఇలబెల్లి సాగర్ లు నేటి రిలే నిరాహారదీక్షలో కూర్చున్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సంబురాలు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, అధ్యక్ష ఎన్నికలు ఆగస్టు సెప్టెంబర్ రెండు నెలలు యూత్ ఓటు ఎన్రోల్మెంట్, ఓటు వేసిన యూత్ కాంగ్రెస్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి బలపరిచిన టీం మొత్తం విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం క్యాంపు కార్యాలయంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కోమల జెమిని, పరకాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి కృష్ణ కాంత్ (నాని) వీరందరూ ఆన్ లైన్ లో ఓటింగ్ ద్వారా విజయం సాధించారు. ఈ సందర్భంగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దాసరి భిక్షపతి, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, పర్నం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, కొత్తపల్లి రవి, లక్కం శంకర్, ఇనగాల రమేష్, పుట్ట రాజు, ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, మంద నాగరాజు, గూడెల్లి సదన్, మచ్చా సుమన్, పసుల విజయ–బద్రయ్య ఏకు రవికుమార్, బొచ్చు మోహన్, సంపత్, నాగుర్ల శ్రీనివాస్, యువజన సంఘం కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, డిసెంబర్ 05, 2024

# అవసరార్థులకు మరిన్ని సేవలు అందించాలి

**➲ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంతర్జాతీయ లయన్స్ క్లబ్బులు అవసరార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ 320ఎఫ్ ఉప గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. లయన్ చొప్పరి సోమయ్య అధ్యక్షతన హనుమకొండ థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి శాయంపేటలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ లయన్స్ క్లబ్బులు ప్రతి ఏటా అనేక సామాజిక కార్యక్రమాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నా అవసరార్థుల సంఖ్య పెరుగుతున్నందున సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేయాలని కోరారు. సభాధ్యక్షులు లయన్ చొప్పరి సోమయ్య, లయన్స్ క్లబ్ రూపొందించిన ప్రణాళికల ప్రకారం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. లయన్స్ క్లబ్ థౌజండ్ పిల్లర్స్ వివిధ రంగాలలో స్థిరపడిన అనేక మంది సభ్యత్వం పొందారని కొన్ని కారణాలవల్ల వార్షిక చందా చెల్లించని కారణంగా వారి సభ్యత్వం రెన్యువల్ కాలేదని, వారందరు సభ్యత్వం కొనసాగించుకునేలా చేయూత నివ్వాలని కోరారు. సీనియర్ లయన్స్ పెండెం వేణుమాధవ్ మాట్లాడుతూ లయన్స్ థౌజండ్ పిల్లర్స్ సంస్థకు 2026లో జిల్లా గవర్నర్ అవకాశం దక్కనుందని కారణం ఇదే సంస్థ నుంచి వాడీజీ–2 గా వ్యవహరిస్తున్న సుధాకర్ రెడ్డికి అవకాశం ఉందన్నారు. కాబట్టి, క్లబ్బుకు మరింత సేవా బాధ్యతలు పెరిగాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ ఆయిల్ కంపనీలు ఐఓసీయల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ తమ వంట గ్యాస్ వాడకందారులకు రూపొందించిన మన "వంటగది మన భాద్యత" అనే క్యాలెండర్ ఈ సందర్భంగా విడుదల చేశారు. సీనియర్ లయన్, తెలంగాణ గ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పీవీ. మదన్ మోహన్ మాట్లాడుతూ తరచుగా సంభవించే గ్యాస్ ప్రమాదాలు కస్టమర్ అజాగ్రత్త వల్ల జరుగుతున్నాయని, ఇందు కోసం కస్టమర్లకు అవగాహన కల్పించే లక్ష్యంతో గత ఎప్రిల్ నుంచి ఆయిల్ కంపెనీ బీఎస్సీ (ప్రాథమిక భద్రతా తనిఖీ) కార్యక్రమాలు ఉచితం గాడెలివరీ బాయ్స్ ద్వారా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇందులో కస్టమర్లకు గ్యాస్ వాడేప్పుడు ఏమి చేయాలి? ఏమి చేయకూడదు అనే అంశాలను వివరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రవి, సీనియర్ లయన్స్ అంజిరెడ్డి, వైవీ. వామన్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రాజగోపాల్, కేయూ పాలక మండలి సభ్యులు రాజు పాల్గొన్నారు.

# పాముకుంట్ల పెద్ద యాదగిరి గౌడ్ మృతి





**వరంగల్ వాయిస్, జనగామ :** కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా గౌరవ సలహాదారు, సీనియర్ నాయకుడు, జనగామ పట్టణ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు, గోపా వ్యవస్థాపక సభ్యుడు పాముకుంట్ల పెద్ద యాదగిరి గౌడ్ ( 82 ) వయోభార సమస్యలతో గురువారం తెల్లవారుజామున హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. జనగామ పట్టణంలోని మహంకాళి స్ట్రీట్ లో వారి స్వగృహంలో వారి భౌతికకాయాన్ని సందర్శనార్థం కుటుంబ సభ్యులు ఉంచారు. దివంగత నాయకుడికి భార్య, కుమార్తె, ముగ్గురు కుమారులు మధు, సుధాకర్, సంతోష్ కుమార్, గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రేముల యాదగిరి, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు, గోపా, కల్లు గీత, గౌడ సంఘాల నాయకులు పాంజాల అశోక్, రమేశ్, రామకృష్ణ, మార్క ఉపేందర్, పాముకుంట్ల కృష్ణమూర్తి, గంగాపురం మహేందర్, మెరుగు బాలరాజు, నామాల శ్రీనివాస్, బైరగోని శ్రీనివాస్, పట్టణ నాయకులు దూలం సత్తయ్య పాముకుంట్ల మధు, ఆలేటి నరేందర్, రంగు వెంకటయ్య, సురుగు మధు, దూడల సిద్ధయ్య, గోపగోని సుగుణాకర్, బొల్లెపెల్లి విశ్వనాథ్, కుర్రముల కుమారస్వామి, బత్తిని నరసింహులు, పెదగోని అంజనేయులు, బబ్బూరు లక్ష్మీనారాయణ, జీడికల్ రమేశ్ నివాళులర్పించారు. యాదగిరి అంతిమ యాత్రలో బంధు మిత్రులు, గౌడ సాంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ గణిత ఫోరం నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి గణిత పరీక్షను నిర్వహించినట్లు టీఎంఎఫ్ నడికూడ మండల శాఖ అధ్యక్షుడు మోడెం రాజేందర్ బాబు, ప్రధాన కార్యదర్శి బి.రజనీకాంత్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి కె.హనుమంతరావు హాజరయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రతిభా పరీక్షలో మొదటి బహుమతి ఆర్. రాంచరణ్ 10వ తరగతి జడ్పీహెచ్ఎస్ వరికోల్, రెండవ బహుమతి ఓ.సాయితేజ 10వ తరగతి జడ్పీహెచ్ఎస్ వరికోల్, మూడవ బహుమతి ఈ. భరత్ 10వ తరగతి జడ్పీహెచ్ఎస్ నార్లపూర్ లకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు దొంతుల శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయులు కళ్యాణి, రాజయ్య, బాలాజీ, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్తాలలో తెచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్రం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి పత్తి రైతుల అమ్మకపు సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సీసీఐ అధికారులు పత్తికి మద్దతు ధర కింటాకు రూ.7,521 ప్రకటించి కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ వారు లూజు పత్తిగా తీసుకొస్తేనే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు వ్యవసాయ మార్కెట్ కు ఆనవాయితీ ప్రకారంగా గన్నిసంచులలోనే పత్తిని తొక్కుకొని తీసుకొస్తున్నారు. ఈ పత్తిని కొనుగోలు చేయమని సీసీఐ అధికారులు చేతులెత్తేయడం వలన రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు పంటను అమ్ముకోవడం జరుగుతుంది. దీనివలన క్వింటాలు ఒకంటికి వెయ్యి రూపాయల నుంచి 2000 వరకు నష్టపోతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో తీసుకొచ్చిన పత్తి బస్తాలను కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని దరఖాస్తులో పేర్కొనడం జరిగింది. రైతులు లూజు పత్తిని జిన్నింగ్ మిల్లు యజమానులకు అమ్మచూపగా మిల్లు యజమానులు కొంత దిగుమతి చేసినాక బాగా లేదని, పేరుతో పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. దీని వలన రైతులు మోసపోతున్నారు. దీన్ని కట్టడి చేయవలసి ఉంది. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు నేరుగా రైతులు తీసుకురావడం వలన రైతులు పంటకు ఎక్కువ ధర అన్న వ్యాపారస్తులకు లేదా సీసీఐకి అమ్ముకునే విధంగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషనర్ చైర్మన్ కోదండరాం రెడ్డికి, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరపున గురువారం వినతి పత్రంఅందజేసి తెలియజేశారు.

# తెలంగాణ స్టేట్ సొసైటీ డైరెక్టర్ గా బొజ్జం రజిత



**వరంగల్ వాయిస్, పరకాల :** సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ అది శ్రీనివాస్, సర్దార్ పుట్ట పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు మహిళా పరస్పర వినియోగదారుల ఎలక్షన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు,18 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన బొజ్జం రజిత రమేష్ తెలంగాణ స్టేట్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. ఈ సంఘంలో చాలా మంది మహిళలు పోటీలో ఉండగా చివరకు బొజ్జం రజిత రమేష్ విజయం సాధించారు. ఈ నియామక పత్రాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తన నియమాకానికి సహకరించిన మున్నూరు కాపు సంఘం పెద్దలకు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల చేతి వాటం..?

**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలో కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుంటున్నారు. సర్పంచుల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇంటి, వ్యాపార, తదితర పర్మిషన్లు ఆగ మేఘాల మీద జారీ చేస్తూ డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సర్పంచులు వస్తే తమ ఆటలు సాగవని, వాళ్లు ఎంతో కొంత విదిలిస్తారని, ఇప్పుడు అయితే సింగిల్ గా తమదే పెత్తనం అయినందున లక్షల రూపాయల్లో ఇల్లు కట్టుకునేవారు ఇంటి పర్మిషన్లకు తమ డిమాండ్ మేరకు డబ్బులు ఇస్తారని, వారే స్వయంగా ఇల్లు కట్టుకునే వారి వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేస్తూ ఇంటి పర్మిషన్ పత్రాలు ఇస్తున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా, మరికొందరు పంచాయతీ కార్యదర్శులు నిక్కచ్చిగా ఉంటున్నారని కూడా చెబుతున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మండల యువజన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, దామెర :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో దామెర నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నల్ల సుధాకర్, ఉపాధ్యక్షులుగా జల్ల ప్రవీణ్, జంగిలి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గడల నరేష్, కార్యదర్శిగా రతన్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# 7న స్కంద షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్కంద షష్టి సందర్భంగా శనివారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నూతన పంచలోహ విగ్రహాలు శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం నుంచి వైభవోపేతంగా ఆలయ అర్చకులు గుండేటి రజినీకుమార్ శాస్త్రి, మార్త సందీప్ శాస్త్రి, మార్త మోహన్, అంకం కళ్యాణ్, బోద్దుల భాస్కర్, దేవాలయ ధర్మదాయ శాఖ ఈఓ వెంకట్రావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పంచలోహ విగ్రహ దాతలు జంగం రాజు– రమాదేవి, మండల చంద్రశేఖర్ భవాని పూజల్లో పాల్గొన్నారు.

# నియోజక వర్గ ఇంచార్జిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిచిన ధరావత్ రాజేష్ నాయక్ గురువారం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, కోడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్, పెద్ద వంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీడీసీలో రోడ్డు భద్రత అవగాహన




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు హనుమకొండలోని చైతన్య డిగ్రీ కాలేజీ లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా (సీఆర్ఎస్బ )రోడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్ బి.శ్రీనివాస రావు రోడ్డు ట్రాఫిక్ నియమాల గురించి, నియమాలు ఉల్లంఘిస్తే ట్రాఫిక్ పోలీసులు విధించే చలాన్ల గురించి, ట్రాఫిక్ ఉల్లంఘన వల్ల జరిగే అనర్థాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ గా ఒడిస్సా నుంచి ఇంటర్నేషనల్ సైక్లిస్ట్ సంతోష్ మిశ్రా అటెండ్ అయ్యారు. రోడ్డు ప్రమాదాలు, అవి జరగడానికి గల కారణాలు, అవి జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మైనర్ డ్రైవింగ్ ఎవరూ చేయకూడదన్నారు. దేశాన్ని రోడ్డు ఆక్సిడెంట్స్ నుంచి కాపాడటంలో యువత బాధ్యత చాలా ముఖ్యమని మిశ్రా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నేషనల్ సైక్లిస్ట్ సత్యానంద్ త్రిపాఠి, సీడీసీ కాలేజి వైస్ ఛాన్సలర్ దామోదర్, రోడ్డు సేఫ్టీ సిబ్బంది, ఆర్ఎస్ఐ నవీన్ కుమార్, ఏఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి, ఈ కార్యక్రమానికి 100 మంది విద్యార్థులు, లెక్చరర్లు హాజరయ్యారు.

# ఎస్సీ రిజర్వేషన్లపై సీఎం న్యాయం చేయాలి



**వరంగల్ వాయిస్, దామెర :** ఏబీసీడీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉప కులాలకు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ దామెర మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవ పోరాటం ఫలించే వేల ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై గత పాలకులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి కలిసికట్టుగా మాదిగ ప్రజలు పోరాడాలన్నారు. ఏబీసీడీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ లో ఉండబడే 59 ఉప కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షుడు గోవింద రవికుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ మాదిగ, సింగరాజు పల్లె గ్రామంలో నూతన కమిటీ సభ్యులు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వడ్డేపల్లి సురేష్ మాదిగ, గ్రామ ఉపాధ్యక్షుడు బొచ్చు రాకేష్ మాదిగ, కార్యదర్శి ప్రచార కార్యదర్శి వడ్డేపల్లి రాజేష్ మాదిగ, కన్వీనర్ మంద నవీన్ మాదిగ, కోశాధికారి కన్నం సురేష్ మాదిగ, గ్రామ అధ్యక్షుడు వడ్డేపల్లి వివేక్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి పవన్ మాదిగ, కార్యదర్శి ఎంఎస్ఎఫ్ దేవరకొండ శ్రావణ్ మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ➲ కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తాయని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు . అనంతరం కలెక్టర్ క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1 నుంచి 8 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడలు నిర్వహించడం





జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పరుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయితీల పరిధిలో 7, 8వ తేదీలలో, మండల పరిధిలో 10 నుంచి 12 వరకు, జిల్లా పరిధిలో 16 నుంచి 21 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కప్-2024 లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్ లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండార్ పల్లిలో కబడ్డీ, ఏటూరు నాగారంలో హ్యాండ్ బాల్ క్రీడల్లో తంగేడు మైదానంలో క్రికెట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఇంచార్జి తుల రవి, క్రికెట్ కొచ్ ఇంచార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి.జనార్దన్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార స్వామి, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు కోట్ల రూపాయల ఆదా

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవి చందర్



**వరంగల్ వాయిస్, ములుగు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ములుగు బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి వరంగల్-2 డిపో మేనేజర్ జోత్స్నతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకం అమలు చేశామని, ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించు కోవడం ద్వారా రూ.3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారంలో బస్ డిపో మంజూరు కావడమే కాకుండా ములుగు జిల్లా కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని కొత్తవాడలోని లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాలలో గురువారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం పురస్కరించుకొని ఆత్మబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గాజర్ల అశోక్ మాట్లాడుతూ "సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. మనకంటే ఆర్థికంగా వెనుకబడిన, వివిధ పరిమితుల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలతో బతుకుతున్న వారిని ఆదుకోవడం మన మానవతా ధర్మమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిశోధనల్లో, శాస్త్రసాంకేతిక రంగాల్లో అంధులు చక్కగా రాణిస్తున్నారు. అటువంటి వారు మనకు స్ఫూర్తిగా నిలవాలి. వారు ఎదగడంలో సహకరించడం మన బాధ్యత" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం ద్వారా వారికి ఆహార విలువలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాలగోని రమేష్, మంతెన సమ్మయ్య, వెలగందుల రవీందర్, బొల్లెపల్లి విశ్వనాథ్, మండల విజేందర్, గాజర్ల ప్రవీణ్ , గాజర్ల నవీన్, జ్ఞానేశ్వరి, చిట్ల చందర్, గిర్నాల శ్రీనివాస్, ఎల్వీ శ్రీకాంత్, జిల్లా కోఆర్డినేటర్ గోవిందు వినయ్ కుమార్, వాలంటీర్లు పద్మ, రజని కుమార్, రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొనొకార్పస్ చెట్లను తొలగించేదెప్పుడు..?

## ➲ నిర్లక్ష్యంగా మునిసిపల్ అధికారులు
## ➲ పట్టించుకోని ప్రజాప్రతినిధులు

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలోని ప్రధాన రహదారి మధ్య డివైడర్ పై గత ప్రభుత్వ హయంలో చేపట్టిన హరితహరం కార్యక్రమంలో పెంచిన కొనొకార్పస్ చెట్లు ప్రమాద కారంగా మారాయి. ఆ చెట్లతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు, సంబంధిత ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు వాపోతున్నారు. కొనొకార్పస్ చెట్లతో అనేక శ్వాస సంబంధిత, హృదయ సంబంధిత రోగాలు వ్యాపిస్తాయని



తెలిసినా పాలకులు, అధికారులు తొర్రూరు పట్టణంలోని డివైడర్ పై నున్న చెట్లను ఎందుకు తొలగించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక పాలకులు, అధికారులు స్పందించి పట్టణంలో ఉన్న కొనొకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, డిసెంబర్ 05, 2024



# మనసంతా సేవే..

# C/o. గండె వెంకటేశ్వర్లు



**కృషి, పట్టుదల, సత్ప్రవర్తన ఆయన సొత్తు. మనసులో, మాటలో అంతా మంచితనమే. చిన్నతనం నుంచే సమాజానికి ఏదైనా మంచి చేయాలన్న తపన కలిగిన ఆయనే.. పరకాలలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డ్ పూర్వ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు. నేటి సమాజంలో సేవాభావంతో, దీక్ష దక్షతలతో ముందుకు సాగుతున్న వారిని మనం వేళ్లపై లెక్కించవచ్చు. అందులో గండె వెంకటేశ్వర్లు మొదటి వరుసలో ఉంటారు.**

- **శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో తన మార్క్**
- **వ్యాపారంలో అందవేసిన చేయి**
- **సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక ముద్ర**

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రోత్సాహంతో నాలుగు పర్యాయాలు చైర్మన్ గా పనిచేసిన గండె వెంకటేశ్వర్లు దాతల సహకారంతో శ్రీకుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. మనసంతా సేవే.. కలిగిన ఈయన హయాంలో శివనామ స్మరణతో ఆలయం మార్మోగింది. ఆయన కృషితోనే శ్రీ కుంకుమేశ్వరాలయం దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

## దయార్ద్ర హృదయుడు..

అందరూ నచ్చిన.. మెచ్చిన వెంకటేశ్వర్లకు దైవభక్తి ఎక్కువ. సేవాభావం, దయార్ద్ర హృదయం కలిగిన ఆయనకు మంచి గుర్తింపు ఉంది. కాబట్టే చాలామంది ఆయనపై ప్రేమ, అనురాగం చూపిస్తారు. బీఆర్ఎస్ లో పనిచేస్తున్న ఆయన నైతిక విలువలను పాటిస్తూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలగకుండా చూసుకుంటున్నారు. సమకాలీన అంశాలపై ఆయనకు స్పష్టమైన అవగాహన ఉంది. రాజకీయాల్లో వచ్చిన మార్పులపై వెంకన్నకు నిశితమైన అభిప్రాయాలు కూడా ఉన్నాయి. అనవసర విషయాల జోలికి అస్సలు వెళ్లరు. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. సామర్థ్యానికి కృషి తోడైతే ప్రతి చోట విజయం తథ్యమని నమ్మే ఆయన శ్రీ కుంకుమేశ్వర ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు.

## కుటుంబ నేపథ్యం..

పోరాటాల గడ్డ పరకాలలో 1976 ఏప్రిల్ 14న గండె ఉదయలక్ష్మి, సత్యానందం దంపతులకు వెంకటేశ్వర్లు జన్మించారు. మొత్తం ఆరుగురు సంతానంలో వెంకన్న పెద్ద కుమారుడు. వీరి పూర్వీకులది శాయంపేట మండలం కొప్పుల గ్రామం. తాత గండే సీతారాములు వ్యాపార రీత్యా పరకాలకు వచ్చి స్థిరపడ్డారు. వీరి తండ్రి సత్యానందం వ్యాపారాన్ని వృద్ధి చేశారు. వరంగల్ కు చెందిన నూక జీవనమాల–భద్రీనాథ్ ల ఐదో కుమార్తె నూక శిరీషను 1999 ఫిబ్రవరి 19న వెంకన్న వివాహం చేసుకున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కూతురు సుప్రియ ఎంటెక్ చేస్తుండగా, కొడుకు బీటెక్ చదువుచున్నారు.

## విద్యాభ్యాసం..

గండే వెంకటేశ్వర్లు ప్రాథమిక విద్య పరకాల శిశు మందిర్ లో కొనసాగింది. ఆదర్శ గురుకులంలో పదో తరగతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఓపెన్ యూనివర్సిటీలో బీఎస్సీ (బీజెడ్సీ) పూర్తి చేశారు. మొత్తం కుటుంబంలో ప్రథమ కుమారుడు కావడంతో అందరూ ఆయనపై ప్రేమానురాగాలు చూపేవారు. వీరి కుటుంబ సభ్యులంతా ఇతర దేశాల్లో స్థిరపడగా ఆయన మాత్రం పురిటి గడ్డలోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్నారు.

## వ్యాపార రంగం..

పరకాలలో గండే సీతారాములు అండ్ కో.. సంస్థకు మంచి పేరు ఉంది. వీరి తాత, తండ్రి వ్యాపారాలను స్థాపించి విస్తృత పరిచారు. వీరిని స్ఫూర్తిగా తీసుకున్న వెంకటేశ్వర్లు 1992 నుంచే వ్యాపార మెలకువలను నేర్చుకున్నారు. ఈయన తోబుట్టువులంతా చదువు, ఉద్యోగం అంటూ ఇతర దేశాలకు వెళ్లారు. వెంకన్న మాత్రం 2008లో సొంతంగా అరుణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను సరసమైన ధరలకు విక్రయిస్తూ మంచి పేరు గడించారు. అలాగే పరకాలలో మొట్టమొదటగా స్వైపింగ్ యంత్రాలను తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కింది. పరకాల ఆర్యవైశ్య సంఘం యూత్ ప్రెసిడెంట్ గా, కుల సంఘానికి కోశాధికారిగా పనిచేశారు. వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ కు సలహాదారుడిగా సేవలందిస్తున్నారు. సమాజ సేవలో ముందున్న వెంకటేశ్వర్లు అనేక స్వచ్ఛంద సంస్థల నుంచి అవార్డులు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.

## సేవా తత్పరుడు..

మానవత్వం మెండుగా కలిగిన గండె వెంకటేశ్వర్లు సేవా తత్పరుడు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఊరికి ఉపకారి కూడా!. నేటి ఆధునిక సమాజంలో నేను, నా కుటుంబం బాగుంటే చాలు అనుకునేవారు చాలామంది ఉంటారు. అయితే కుటుంబంతో పాటు సమాజంలోని వారంతా హాయిగా జీవించాలని కోరుకునే వారు కొంతమందే ఉంటారు. సరిగ్గా ఇలాగే ఆలోచించాడు వెంకటేశ్వర్లు. ఆయన సొంతంగా తవ్వించుకున్న మంచి నీటి బావి నీటిని పట్టణ ప్రజలకు పుష్కరకాలంగా అందిస్తున్నారు. లక్షల రూపాయల అద్దె వద్దని ప్రజలకు ఉచిత సేవ చేస్తున్నారు. ఏటా మండు వేసవిలో ప్రజల గొంతు తడుపుతూ జలదాతగా ఆయన కీర్తింపబడుతున్నారు. అలాగే, మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించి రెడ్ క్రాస్ సంస్థకు రక్తదానం చేశారు.








గడ్డం కేశవమూర్తి



























## ఆలయ నగరి.. శ్రీ కుంకుమేశ్వరాలయం

దైవభక్తి మెండుగా కలిగిన గందె వెంకటేశ్వర్లు సంకల్పం చాలా గొప్పది. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో ప్రతి ఏటా షష్టి జాతర వేడుకలను ఘనంగా జరిపించిన ఆయన శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో అందరి దేవతల విగ్రహాలను ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించడంతోపాటు, ఆలయంలో ఆధునిక హంగులు సమకూర్చారు. పరకాల పట్టణంలో కొలువుదీరిన ఈ దివ్య క్షేత్రం ఆధ్యాత్మిక విశ్వ నగరిగా రూపుదిద్దుకున్నది. గందె వెంకటేశ్వర్లు కృషితో ఈ ఆలయం కొత్త సొబగులు అద్దుకున్నది.

### శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి..

పరకాల ప్రాంత ప్రజలు ఇలవేల్పుగా భావించే శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. పండుగల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయం చుట్టూ ప్రహరీ, సీసీ రోడ్లను నిర్మించారు. మేదా దక్షిణామూర్తి విగ్రహంతో పాటు, మరో 50 ఇతర దేవతల విగ్రహాలు, ఆఫీస్ కార్యాలయం, శివకోటి స్తూపం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో సుమారు వేయి టిప్పర్ల మొరం పోసి చదును చేసి బండరాయి పరిచారు. ఆలయం పశ్చిమాన ప్రత్యేక ద్వారం ఏర్పాటు చేయడంతో పాటు విద్యుద్దీకరణ పనులు పూర్తి చేశారు. ముఖ్యంగా దాత ముప్పిడి శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో ఆలయ ప్రాంగణంలో పెద్ద షెడ్డును నిర్మించారు. ఫర్నీచర్, వెండి సామాన్లు, ఇత్తడిమకర తోరణాలు, సత్యనారాయణ స్వామి వ్రతం పీటలు తదితరాలను సమకూర్చారు. వివిధ సందర్భాల్లో బంగారు, వెండి, అల్యూమినియం వస్తువులను దాతలు అందజేశారు. దైవ కృప వల్లే ఇది సాధ్యమైదంటారు. ఉన్నంతలో ఇతరులకు సహాయ పడాలన్నదే ఆయన లక్ష్యం. ఆయన హయాంలో ప్రతి ఏటా షష్టి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ముఖ్యంగా ఆలయ అర్చకులు నాగభూషణ శర్మ, సంపత్ శర్మ సహకారంతో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దాతల సహకారంతోనే శ్రీ కుంకుమేశ్వరాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచారు. సర్వేజనా సుఖినోభవంతు సూక్తిని నమ్మిన వెంకటేశ్వర్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్నారు.





గడ్డం
కేశవమూర్తి





# కన్నుల పండువగా.. అయ్యప్ప శోభాయాత్ర

- **వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న స్వాములు**
- **మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** శ్రీ అయ్యప్ప సేవా సమితి, నాగమయ్య కుటీరం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఉర్సు బొడ్రాయి శ్రీ శివాంజనేయ స్వామి ఆలయం నుంచి నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. పెద్ద సంఖ్యలో హాజరైన అయ్యప్ప స్వాములు, చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. అయ్యప్ప స్వామి, మహిషి, శంకరుడు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, గణపతి, భద్రకాళి తల్లి, సరస్వతి మాత, శ్రీ ఆంజనేయ స్వామి, ఇద్దరు భటుల వేషధారణ అందరినీ మంత్రముగ్ధులను చేసింది. వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. లక్కవారి వాడ, ఉర్సు చిన్న మహంకాళి ఆలయము, ఉర్సు ప్రసూతి ఆసుపత్రి వీధి, కుమ్మరి వాడ, ఉర్సు జెండా, పద్మశాలి వీది, ఉర్సు బొడ్రాయి మీదుగా శ్రీ నాగేశ్వరస్వామి దేవాలయం వరకు జరిగి శ్రీ అయ్యప్ప స్వామి శోభాయాత్రలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో శోభయాత్రకు స్వాగతం పలికారు. ఈనెల 8వ తేది ఆదివారం నాగమయ్య గుడి వద్ద అయ్యప్ప స్వామి మాహా పడిపూజ, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అయ్యప్పలు తెలిపారు.



ఇందులో అయ్యప్పలతోపాటు స్థానికులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

# హోమ్ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** హోమ్ గార్డుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం హోమ్ గార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం వారి సమస్యలను గాలికి వొదిలేసి, వారితో వెట్టి చాకిరీ చేయించగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్దతిని అవలంభిస్తుందని ఆరోపించారు. వారు సివిల్ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వివక్షకు గురవుతున్నారన్నారు. హోమ్ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికీ ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని, పోలీసులతో సమానంగా మరణించిన హోమ్ గార్డుల కుటుంబాలకు భద్రత కల్పించాలని, ఇతర బెనెఫిట్స్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ గార్డుల విషయంలో స్పందించడం లేదని డాక్టర్ వన్నాల వెంకట రమణ ఆరోపించారు.



# ఫైరింగ్ లో శిక్షణ

## పాల్గొన్న 45మంది ఎన్ సీసీ కేడెట్లు

**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్ నగరంలోని 4వ తెలంగాణ ఎన్ సీసీ వాయు విభాగం వరంగల్ వారెంట్ ఆఫీసర్ శర్మ, కర్పరల్ ఫణి ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వర్ధన్నపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 45 మంది ఎన్ సీసీ కేడెట్లకు గురువారం ఒక రోజు ఫైరింగ్ లో శిక్షణ ఇచ్చారు. మామునూరులోని ఎయిర్ ఫీల్డ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో థర్డ్ ఆఫీసర్ చింతం నాగరాజు, ఫస్ట్ ఆఫీసర్ మనుజేందర్ రెడ్డి వెపన్ ట్రైనింగ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు 0.22 రైఫిల్ తో ఫైరింగ్ చేసి ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. అనంతరం మామునూరు సీఐ, సిబ్బందితో కలిసి శిక్షణ ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి, దేశ రక్షణలో భాగస్వాములు కావడానికి సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు.

# ఎంజీఎంలో మహిళా శక్తి క్యాంటీన్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఆమె ప్రారంభించారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ.1.35 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఎంజీఎంలో ఓపీ రోగుల కోసం ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీలతో కలిసి మంద్రి ప్రారంభించారు. పచ్చదనంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు. . ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టీఎల్ఎఫ్ లకు మంత్రి కొండ సురేఖ, మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి ట్రోఫీ బహుకరించి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్, ఆర్ఎంఓలు మురళి శ్రీనివాస్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### రూ.30లక్షలతో..

నగరంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో రూ.30 లక్షల జనరల్ ఫండ్ తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి కొండ సురేఖ శంకుస్థాపన చేశారు. శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ముఖద్వారంవద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రూ.30 లక్షలతో డ్రైనేజీ, రోడ్ల పనులు పూర్తి చేసుకోవాలన్నారు. అదేవిధంగా డివిజన్ లో ఇంకా అభివృద్ధి పనులు ఉంటే త్వరగా పూర్తి చేసుకోవాలని కార్పొరేటర్ కు సూచించారు. వరంగల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వరంగల్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ డాక్టర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, అంబి సాంబరాజు, భూక్యా మోతిలాల్ నాయక్, కూచన రవీందర్, సిలువేరు రాజు, కూచన ఏకాంబరం, పాలకుర్తి హరిప్రసాద్, దేవర ప్రసాద్, పల్లకొండ హరికుమార్, రేపూడి కిరణ్, శ్రీరంగం లక్ష్మణ్, బొట్ల సుధాకర్, శ్రీకాంత్ అయ్యగారు, గరిగే రమేష్, రాజేష్, సుల్తాన్, సమ్మక్క, పల్లకొండ రాజమణి, ఉమాదేవి, ఓని సరిత, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# స్టడీ మేటీరియల్ వితరణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్ ఆధ్వర్యంలో ఎల్ బీ నగర్ లోని మాసూమ్ అలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కావటి కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్ సి అప్పరాజు చంద్ర మోహన్, లయన్స్ క్లబ్ వరంగల్ స్పోర్ట్స్ అధ్యక్షులు రాజీవ్ రావు, సెక్రటరీ ఆర్.కె రాజు, వైస్ ప్రెసిడెంట్ పోశాల సురేందర్, డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com